క్లుప్తంగా

ఉచిత దంత వైద్య శిబిరం



పొదలకూరు : స్థానిక శిరిడీ సాయిబాబా మందిరంలో నెల్లూరు స్మైల్ హాస్పిటల్ యాజమాన్యం వారు గురువారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 68 మందికి దంత పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. శిబిరంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ భవానీ పాల్గొన్నారు.

గంగపట్నంలో పశువైద్య శిబిరం



ఇందుకూరుపేట : మండలంలోని గంగపట్నం గ్రామంలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఏడీ మురళీకృష్ణ పర్యవేక్షణలో పశువులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్యాధికారులు అస్లాం, రాజేశ్వరి, ఏహెచ్ఏలు జగదీష్, జశ్వంత్, మస్తానయ్య, స్థానిక నేత దండిగుంట ఫణీంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికల వసతిగృహంలో పరిశీలన



దోమతెరలను పరిశీలిస్తున్న హుస్సేనమ్మ

నెల్లూరు సిటీ: పొదలకూరు రోడ్డులోని గిరిజన బాలికల వసతిగృహాన్ని మలేరియా అధికారి హుస్సేనమ్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. హాస్టళ్లలో కిటికీలకు మెష్‌లను బిగించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. కొన్ని కిటికీలకు రంధ్రాలుండటన్ని గమనించి సరిచేయాలని ఆదేశించారు. దోమలతో వ్యాపించే వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించామని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, మలేరియా హెల్త్ సూపర్‌వైజర్ శ్రీధర్, హెల్త్ అసిస్టెంట్ నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు పేరిట మోసం

• ప్రధాన నిందితుడి కోసం గాలింపు

నెల్లూరు(క్రైమ్): తక్కువ ఖర్చుకే ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని మోసగించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. నగరంలో నివాసం ఉంటున్న అనిత తన కుమారుడికి నీట్‌లో ర్యాంక్ రాకపోవడంతో నిరాశ చెందారు. కుమారుడ్ని ఎలాగైనా డాక్టర్‌ను చేయాలని నిర్ణయించుకున్న ఆమెకు అశ్వినీకుమార్ పరిచయమయ్యారు. తనకు పలువురు వైద్య కళాశాలల ప్రిన్సిపల్స్ తెలుసునని.. తక్కువ ఖర్చుకే ఎంబీబీఎస్ సీటు ఇప్పిస్తామని నమ్మబలికారు. అతని మాటలను నమ్మిన అనిత రూ.18 లక్షలను ఇచ్చారు. అప్పటి నుంచి సీటు ఇప్పించకుండా ముఖం చాటేశా రు. దీంతో గత నెల్లో బాధితురాలు నిలదీయగా, తన అనుచరులతో దాడి చేయించారు. బాధితురాలి ఫిర్యా దు మేరకు వేదాయపాళెం పోలీసులు నిందితులపై వి విధ సెక్షన్లతో పాటు హత్యాయత్నం కేసును నమోదు చేశారు. కొద్ది రోజుల అనంతరం హత్యాయత్నం చేసిన వారిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితు డి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

మూలస్థానేశ్వరాలయంలో విశేష పూజలు



నెల్లూరు(బృందావనం): కార్తీక మాసాన్ని పురస్కరించుకొని మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషకాలు, క్షీరాభిషేకం, రుద్రహోమం, ఆకాశ దీపాలంకరణ, ప్రాకారోత్సవం తదితరాలను భక్తిశ్రద్ధలతో గురువారం నిర్వహించారు. ఉభయకర్తలుగా లక్ష్మీనరసయ్య, రమణమ్మ, వెంకటకృష్ణయ్య, ప్రమీల దంపతులు వ్యవహరించారు. ఈఓ ఆరంబాకం వేణుగోపాల్ పర్యవేక్షించారు.

సాయం చేస్తూ.. భరోసా కల్పిస్తూ..

మిచాంగ్ తుపాన్ ప్రభావంతో రైతులతో పాటు సాధారణ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో తాగునీరు, ఆహార సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో వరద బాధితులకు తమ వంతుగా వైఎస్సార్‌సీపీ నేతలు, స్వచ్ఛంద సంస్థలు అండగా నిలుస్తున్నాయి. వారికి కావాల్సిన తాగు నీటిని, ఆహారాన్ని, నిత్యావసర సరుకులను అందిస్తూ మేమున్నామంటూ భరోసా కల్పిస్తున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

పొదలకూరు : మండలంలోని నావూరుపల్లి గిరిజన కాలనీలో నివాసం ఉంటున్న తుఫాను బాధిత గిరిజనులకు గురువారం ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి సరకులను అందజేశారు. సర్పంచ్ గాలం వెంగయ్య మాట్లాడుతూ 19 కుటుంబాలకు చెందిన గిరిజనుల ఇళ్లలోకి వర్షపు నీరు చేరడంతో ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, పామాయిల్ ప్యాకెట్, కిలో ఆలుగడ్డలు, కిలో ఉల్లిపాయలు, కిలో కిందిపప్పు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ



తహసీల్దార్ సాయిగణేష్‌బాబు, వీఆర్వో రామయ్య, పార్టీనాయకులు సీహెచ్ రమేష్, కే.పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా

పొదలకూరు : మిచాంగ్ తుపాను వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తాయి. మండలంలోని ఇనుకుర్తి పంచాయతీలో తాగునీటి కోసం అల్లాడుతున్న గ్రామస్తులకు పంచాయతీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నేత పెదమల్లు శ్రీనివాసులురెడ్డి ట్యాంకర్‌తో తాగునీటిని అందించారు. పంచాయతీలో ఎక్కడ సమస్య ఉందో సెక్రటరీ రత్తయ్య ద్వారా తెలుసుకుని ట్యాంకర్‌తో తాగునీటిని ఆయా ప్రాంతాలకు తీసుకుని వెళ్లి సరఫరా చేశారు. రాపూరు మార్గంలో ఉన్న ఇనుకుర్తి పంచాయతీలో విద్యుత్ పునరుద్ధరణ పనులు



ఇనుకుర్తిలో ట్యాంకర్ వద్ద తాగునీటిని పట్టుకుంటున్న మహిళలు

కొంత ఆలస్యం కావడంతో తాగునీటికి గ్రామస్తులు ఇబ్బంది పడడంతో సర్పంచ్ సహకారం అందించి ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు.

ముంపు వాసులకు అండ

తోటపల్లిగూడూరు : తుపాన్ కారణంగా ముంపునకు గురైన పేడూరు కొలిదిబ్బ గిరిజన కాలనీ వాసులకు ఓజోన్ ఫౌండేషన్ ట్రస్ట్ సిబ్బంది గురువారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు ప్రభుదాస్ ఆధ్వర్యంలో సభ్యులు కాలనీలోని 30 కుటుంబాలకు బియ్యం, కూరగాయలతో పాటు ఇతర నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. కార్యక్రమం



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సిబ్బంది

లో ట్రస్ట్ సభ్యులు మన్మధకుమార్, కల్పన, చంద్రకళ, రామకృష్ణ, మాధురి, శాంతి, సుధీర్, కుమార్, సంతోష్ కుమార్, రమేష్, చరణ్ పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వ భరోసా

విడవలూరు : మండలంలోని రామచంద్రాపురం, ఊటుకూరు, చౌకచర్ల, పార్లపల్లి గ్రామాల్లో పునరావాస కేంద్రాల్లో ఉంటున్న ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు ఒక్కో కుటుంబానికి రూ.2,500లను ఆయన గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు, సర్పంచ్ కరిపింగారి శీనయ్య, వైఎస్సార్‌సీపీ నేతలు జయప్రకాష్, కొండూరు బాబు, వీఆర్వో జి.గోవర్దన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ఇందుకూరుపేట: పునరావాస కేంద్రంలో ఉన్న కొమరిక వరద బాధితులకు ప్రభుత్వం అందించే రూ.2,500ల ఆర్థిక సాయాన్ని గురువారం గ్రామంలో అందజేశారు. దాదాపు 28 కుటుంబాలకు ఆర్థిక సాయంతో పాటు బియ్యం, దుప్పట్లు పంపిణీ చేసినట్లు పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు గూడూరు శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ చెన్నారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇస్కపాళెంలో..

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని ఇస్కపాళెం గ్రామ పంచాయతీ రాయలసీమ గిరిజనకాలనీ ప్రజలకు గురువారం నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు మాట్లాడుతూ తుపాను ప్రభావంతో షెల్టర్‌లో ఉన్న కాలనీ వాసులకు ప్రభుత్వం తరఫున తక్షణ సాయంగా నిత్యావసర సరుకులు, నగదు అందజేశామన్నారు. కార్యక్రమంలో కోడూరు మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ మంజులమ్మ, వీఆర్వో యాదగిరి, పంచాయతీ కార్యదర్శి కావేరి తదితరులు పాల్గొన్నారు.



విడవలూరు : నిత్యావసర సరుకులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : సరుకుల అందజేత



ఇందుకూరుపేట: నగదు అందజేస్తున్న అధికారులు, నాయకులు

కులగణన సర్వేకు సహకరించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీహరి

కోవూరు : కులగణన సర్వేకు కుల సంఘాలు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. కోవూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో కులగణనకు సంబంధించి వివిధ కుల సంఘాలు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సర్వే కోసం వచ్చే బృందానికి ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఏఏబీ సభ్యుడు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి.పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జున్‌రెడ్డి, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిశోర్ సింగ్, డీఎల్డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంఈఓలు రహీమ్, వై.చెంచు లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

వైభవంగా సహస్ర దీపారాధన



పొదలకూరు : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో సహస్ర దీపారాధనను గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు దీపాలను వెలిగించి బాబాను దర్శించుకున్నారు. గత 17 ఏళ్లుగా సహస్ర దీపారాధన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర సేవా సమితి సొసైటీ చైర్మన్ చీమకుర్తి రాజగోపాల్ తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి దామోదరం, సభ్యులు లక్కాకుల ఆనంద రావు, సుబ్బానాయుడు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టంపై నివేదిక సిద్ధం



కొడవలూరు : బసవాయపాళెంలో పంట నష్టాలను పరిశీలిస్తున్న ఏఓ లక్ష్మి



విడవలూరు : దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న అధికారులు

కొడవలూరు : తుపాను కారణంగా జరిగిన పంట నష్టాల నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు ఏఓ లక్ష్మి తెలిపారు. మండలంలోని బసవాయపాళెం, వెంకన్నపురం, గండవరం గ్రామాల్లో తుపాన్ వల్ల ఏర్పడిన పంట నష్టాలను గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు 80 శాతం రాయితీపై వరి విత్తనాలు పంపిణీ చేయనున్నామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వరి విత్తనాలు పొందాలని కోరారు. ఆమె వెంట వీఏఏలు కె.విష్ణుప్రియ, బి.లిఖిత, టి.కవిత, కె.శ్రావ్య ఉన్నారు.

విడవలూరు : మండలంలోని రామతీర్థం గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న వరి, వేరుశనగ పొలాలను వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీలక్ష్మి, కోవూరు ఏడీఏ సుజాత గురువారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ దెబ్బతిన్న పంటలకు సంబంధించి వ్యవసాయాధికారుల సూచనలు తప్పక పాటించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఏఓ వెంకట కృష్ణయ్య ఈ సందర్భంగా కోరారు.

ప్రతి రైతుకు ప్రభుత్వ భరోసా

కోవూరు : తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఇటీవల తుపాన్ కారణంగా దెబ్బతిన్న ఆకుతోటలు, అరటి సాగు తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారుమడులు పోసి నష్టపోయిన ప్రతి రైతుకు 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు అందజేయాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశాలిచ్చారన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలకు సంబంధించి రూ.32 కోట్ల మేర నష్టం వాటిల్లిందని, అలాగే 60 వేల ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్నాయని, 10 వేల ఎకరాల వరకు నాట్లు వేసిన పొలాలు దెబ్బతిన్నాయని ప్రాథమిక అంచనా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ పంటలకు సంబంధించి సర్వే ప్రక్రియ జరుగుతుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మండల ఏఏబీ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు మీరారెడ్డి, వెంకటరమణారెడ్డి, సుధీర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఉద్యాన శాఖ అధికారి విశాల్, గ్రామ వ్యవసాయ సహాయకురాలు శ్వేతలేఖ ఉన్నారు.



ఆకుతోట వంటలను పరిశీలిస్తున్న రాష్ట్ర ఏఏబీ సభ్యుడు, అధికారులు

నిరుద్యోగులకు వరం ‘విశ్వకర్మ యోజన’

కొడవలూరు : నిరుద్యోగులకు పీఎం విశ్వకర్మ సంకల్ప యోజన పథకం వరం లాంటిదని ఈఓపీఆర్డీ వి.డేవిడ్ తెలిపారు. మండలంలోని గుండాలమ్మపాళెం సచివాలయంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 రకాల చేతి వృత్తులపై శిక్షణ ఇవ్వడంతో పాటు చేతి వృత్తులను ఏర్పాటు చేసుకునేందుకు పూచీకత్తు లేని రుణ సాయం అందించడం పథకం లక్ష్యమన్నారు. శిక్షణ కాలంలో రోజుకు రూ.500 గౌరవ వేతనం చెల్లించడంతో పాటు శిక్షణ పూర్తయిన వెంటనే పనిముట్ల నిమిత్తం రూ.15 వేలు చెల్లిస్తారని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్వయం సహాయక సంఘాలకు రూ.60 లక్షల రుణాల చెక్కులను అందజేశారు. డ్రోన్‌ల ద్వారా ఎరువులు, పురుగు మందులు పిచికారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీఎం ఎస్.రుక్మిణి, ఏఓ లక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎ.రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె.రాజేశ్వరమ్మ, పంచాయతీ కార్యదర్శి అంకమరాణి, నాయకులు విజయశ్రీ, రాఘవేంద్రరావు, మురళీకృష్ణ, ప్రసూన తదితరులు పాల్గొన్నారు.



డ్రోన్‌లతో ఎరువులు, పురుగు మందుల పిచికారీపై అవగాహన

నేడు ‘ఆడుదాం ఆంధ్రా’ కిట్‌ల పంపిణీ

కొడవలూరు : మండలంలోని అన్ని సచివాలయాలకు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ‘ఆడుదాం ఆంధ్రా’ క్రీడా కిట్‌లు పంపిణీ చేస్తారని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు గురువారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 11 గంటలకు జరిగే కార్యక్రమానికి అన్నిశాఖల అధికారులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

వారి ఓట్లను తొలగించాలని వినతి



కలెక్టర్‌కు వినతిపత్రమిస్తున్న నేతలు

నెల్లూరు (దర్గామిట్ట): ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఓటు హక్కు కలిగిన వారిని గుర్తించి.. వారి ఓటును తొలగించేలా చర్యలు చేపట్టాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, తోటపల్లిగూడూరు మండలాధ్యక్షుడు శంకరయ్యగౌడ్ కోరారు. ఈ మేరకు కలెక్టర్ హరినారాయణన్‌కు వినతిపత్రాన్ని గురువారం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఇలాంటి ఓట్లను తొలగించాలని కోరారు.

15న యునైటెడ్ సింహపురి క్యారల్స్



మాట్లాడుతున్న నిర్వాహకులు

నెల్లూరు(బృందావనం): సింహపురి యునైటెడ్ క్యారల్స్‌ను ఈ నెల 15న నిర్వహించనున్నామని సింహపురి అసోసియేట్స్ ఇన్ క్రైస్ట్ చైర్మన్ గుర్రం అరుణ్‌కుమార్ తెలిపారు. నగరంలోని బాప్టిస్ట్ చర్చి డౌనీహాల్లో విలేకరుల సమావేశంలో గురువారం ఆయన మాట్లాడారు. యేసుక్రీస్తు జనన సందేశాన్ని వివరించే ప్రత్యేక పాటలతో నగరంలో భారీ ర్యాలీని నిర్వహించనున్నామని తెలిపారు. సుబేదారు పేటలోని ఏబీఎం కాంపౌండ్ నుంచి బట్వాడిపాళెం సెంటర్ వరకు ర్యాలీ సాగుతుందని వివరించారు. కన్వీనర్ డేవిడ్ దయాసాగర్, కో కన్వీనర్లు బ్రదర్ జానీజో, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

80 శాతం సబ్సిడీపై విత్తనాల పంపిణీ

వెంకటాచలం : తుపాన్ కారణంగా నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడీతో వరి విత్తనాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య పేర్కొన్నారు. నారుమళ్లు దెబ్బతిన్న రైతులకు వెంకటాచలంలోని రైతు భరోసా కేంద్రంలో వరి విత్తనాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటశేషయ్య మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పర్యటించి ప్రజల, రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారని చెప్పారు. ఎక్కువ మంది రైతులకు సంబంధించి నారుమళ్లు దెబ్బతినడంతో వెంటనే ఆర్బీకేల ద్వారా 80 శాతం సబ్సిడీతో విత్తనాల పంపిణీకి చర్యలు చేపట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ ఏడీ శ్రీనివాసులు, ఏఓ హరి కరుణాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు విత్తనాలు అందజేస్తున్న వెంకటశేషయ్య

విద్యుత్‌శాఖ అవిశ్రాంత సేవలు

• ప్రతి పల్లెకు విద్యుత్ పునరుద్ధరణ

తోటపల్లిగూడూరు : మిచాంగ్ తుపాన్ వల్ల జరిగిన నష్టాన్ని విద్యుత్‌శాఖ అధికారులు అవిశ్రాంతంగా శ్రమించి సరఫరాను పునరుద్ధరించారు. భారీ వర్షాలకు పెనుగాలి తోడు కావడంతో కోడూరు, తోటపల్లిగూడూరు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో వందలాది విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పాటు కిలోమీటర్ల మేర విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. ఈ క్రమంలో నెల 3 నుంచి 6వ తేదీ వరకు పల్లెలు అంధకారంలోకి వెళ్లాయి. ప్రభుత్వ ఉన్నతాధికారుల సూచనలతో స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది గత రెండు రోజులుగా తీవ్రంగా శ్రమించారు. నేలకొరిగిన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ లైన్లను పునరుద్ధరించే గురువారం నాటిని ప్రతి పల్లెకు సరఫరాను పునరుద్ధరించారు. దీంతో కోడూరు, తోటపల్లిగూడూరు ఏఈలు సునీల్‌కుమార్, శ్రీనివాసులతో పాటు ఆ శాఖ సిబ్బందిని ప్రజలు ప్రశంసిస్తున్నారు.



తోటపల్లిగూడూరు : నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని యథాస్థానానికి చేరుస్తున్న విద్యుత్‌శాఖాధికారులు

విద్యుత్ శాఖకు జోహార్

విడవలూరు : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మిచాంగ్ తుపాను ప్రభావంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో ప్రజలు తాగునీటికి సైతం ఇబ్బందులు పడ్డారు. అయితే విద్యుత్‌శాఖ అధికారులు రేయింబవళ్లు పనిచేసి సరఫరాను పునరుద్ధరించారు. వీరి శ్రమకు ప్రతి ఒక్కరూ జోహార్లు కొడుతున్నారు.



విడవలూరు : ట్రాన్స్‌ఫార్మర్‌ను సరిచేస్తూ..



విడవలూరు : స్తంభం ఎక్కి తీగలను సరిచేస్తూ..

యుద్ధ ప్రాతిపదికన పనులు

• అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సునీల్

ఇందుకూరుపేట : విద్యుత్ సరఫరా పునరుద్ధరణ కోసం మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయిస్తున్నామని విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని ఇందుకూరుపేటలో గురువారం ఆయన మాట్లాడుతూ తుపాన్ వల్ల విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. మండల పరిధిలో 33 కేవీకి సంబంధించి 52, 11 కేవీకి సంబంధించి సుమారు 250 వరకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని చెప్పారు. పొరుగు జిల్లాల నుంచి సిబ్బందిని తీసుకొచ్చి పది బృందాలుగా పనిచేయిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే మండలంలోని గృహాలకు విద్యుత్‌ను పునరుద్ధరించామని, శుక్రవారంలోగా వ్యవసాయ, పరిశ్రమలకు నిరంతర సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.



మాట్లాడుతున్న సునీల్‌కుమార్